నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, 02
జూలై, 2025

వైద్యుడు దేవుడితో సమానం
ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, జూలై 1 (నినాదం) : వైద్య నారాయణ హరి అంటే వైద్యుడు దేవుడి తో సమానమని అర్థమని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే సందర్భంగా లయన్ దొంతి శ్రీనివాస్ ఏర్పాటుచేసిన డాక్టర్లకు సన్మాన కార్యక్రమం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసే డాక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్స్ డే లైన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేయడం ఎంతో అభినంద విషయమని మల్కాజ్గిరి ప్రభుత్వంలో ఏర్పాటు చేసి డాక్టర్లన్నీ అందరిని సన్మానించుకోవడం వారి సేవలను గుర్తు వినియోగించుకోవడం శుభ పరిణామామని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ రాజు,డాక్టర్ సునీత డాక్టర్ సంగీత్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సభ్యులు లయన్ గంప నాగేశ్వరరావు లయన్ దొంతి శ్రీనివాస్, లయన్ లింగారెడ్డి,లయన్ మనోహర్ రెడ్డి,లయన్ రవీందర్ నాథ్ గుప్తా,లయన్ కమలాకర్, లయన్ సాంబశివరావు,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, జీకే హనుమంతరావు, అమినుద్దీన్, చిన్న యాదవ్, రాము యాదవ్, హేమంత్ పటేల్, ఉపేందర్, సురేష్ మల్లేష్ యాదవ్ నవీన్ యాదవ్ సర్వీస్ యాదవ్, శ్రీనివాస్, వెంకటేష్, వాసు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనగర్ కాలనీలో పైప్‌లైన్ పనులు ప్రారంభించాలి
జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్, కాలనీ వాసుల విన్నపం

అల్వాల్, జూలై 1(నినాదం న్యూస్) : శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో డ్రైనేజ్ పైప్ లైన్ ను త్వరగా ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సహకారంతో కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్‌కు కాలనీ వాసులు కార్పొరేటర్ జితేంద్రనాథ్ కలసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఈ నాగేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రావు, శ్రీశైలం యాదవ్, వీనస్ మేరీ ,విష్ణు,వెంటనే జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ స్పందించి జిహెచ్ఎంసి అల్వాల్ ఈ ఈతో మాట్లాడి త్వరలో పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

అల్వాల్, జూలై 1 (నినాదం) : అల్వాల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్స్ డే ను పురస్కరించుకుని ఘనంగా వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి అభి నందనలు తెలిపారు. జేఏసీ నాయకులు సురేందర్ రెడ్డి డాక్టర్లను శాలువలతో సత్కరించారు. అనంతరం జేఏసీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవుని తర్వాత దేవుడుగా డాక్టర్లను కొలుస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, డాక్టర్ శైలజ,డాక్టర్ అనఘ, నర్సులు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవం

అల్వాల్, జూలై 1 (నినాదం) : అల్వాల్ వాటర్ ట్యాంక్ వద్ద గల శ్రీ దేవి దర్శనం రేణుక ఎల్లమ్మ దేవాల యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవా రి వార్షిక కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కళ్యాణంలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిఈ యొక్క కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డివై సుదర్శన్, బిఆర్ఎస్ నాయకులు లడ్డు నరేందర్ రెడ్డి జేఏసీ సురేందర్ రెడ్డి స్వర్ణగిరి ప్రశాంత్, రెహమాత్, యాదగిరి గౌడ్, రాజేందర్ ప్రశాంత్ సురేష్,స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం

దమ్మపేట, జూలై 1 (నినాదం) : మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండలంలో ఉన్న పలువురు వైద్యులను అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వాసవి క్లబ్ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ ధారా మల్లికార్జునరావు మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైందని, కలియుగ ప్రత్యక్ష దేవుళ్ళు డాక్టర్లని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నిరంతరం వైద్య సేవలందిస్తున్న వైద్యులను సన్మానించడం అభినందనీయం అన్నారు. తమ వృత్తిని గుర్తించి సత్కరించిన లయన్స్ క్లబ్ వారికి వైద్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధారా నరసింహారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంబద్రం, దారా ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రదీప్, వినోద్, సాయిరాం జనార్ధన్, మండల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టి కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలు

మల్హార్ జూలై 1 (నినాదం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్ర కొయ్యూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు పోరిక సమ్మయ్య ఆదేశాల మేరకు కొయ్యూరు చౌరస్థలో కాంగ్రెస్ పార్టీ ఎస్టి కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలను ఎస్టి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాకావత్ సవేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో లాకావత్ సవేందర్ ,తిరుపతి, నరేష్, రవి, స్వామి, ఉమేష్, పున్నం, రాహుల్, దేవేందర్, కిషన్, బీసీ సంఘం నాయకులు, సమ్మయ్య, శ్రీనివాస్, వినయ్, గౌస్, రాజేందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు కనిపించే దేవుళ్లు

హుజూర్నగర్ గరిడేపల్లి, జూలై 01 (నినాదం) : ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సూర్యాపేట జిల్లా గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వి. నరేష్, ఆయుర్వేదిక్ డాక్టర్ అనిత లను సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు కనిపించే దేవుళ్ళని వారిని సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఆరోగ్య సేవలో అంకితభావంతో సేవలు నిర్వర్తించాలన్నారు. వైద్యుడు, రోగి మధ్య సంబంధం మెరుగుపడాలన్నారు. అప్పుడే మనకు సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్.ఎన్ శారద, సూపర్వైజర్ ఎన్.అంజయ్య, వెంకటరమణ సీనియర్ అసిస్టెంట్ కలీం, ఎంఎల్ హెచ్‌పిలు, అశోక్, సాయి, స్టాఫ్‌నర్స్ యశోద, ఎల్‌టి ఉపేందర్ ఫార్మసిస్ట్ కృష్ణ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎఎన్ఎంలు సరస్వతి, కవిత, అరుణ, అంజలి, సైదమ్మ రాజకుమారి, విజయ, రేణుక, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

విద్యార్థులతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్

సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలి

మంచుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జూలై 01(నినాదం) : కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. మంచుకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల తెలుగు పద్యాలు, ఆంగ్లం చదివే పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ప్రభుత్వ ఆదేశాలనుగుణం గా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని విద్యాధికారులకు సూచించారు. ఆంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రూమ్, మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి తెలుగు చదవడం, ఇంగ్లీష్ మాట్లాడటం అనర్గళంగా వచ్చేలా చూడాలని అన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ఇందుకు ప్రారంభం నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. శిశువుల ఎదుగుదల మానిటరింగ్ నిరంతరం చేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు వంద శాతం టీకాలు వేయించాలని అన్నారు. కలెక్టర్ పర్యటన సమయంలో జిల్లా విద్యాధికారి ఎస్.సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు కరుణకుమారి, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

ఖమ్మం, జూలై 01 (నినాదం) : పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టర్ కార్యాలయంతో ధర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పిడిఎసు యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్ మాట్లాడుతూ, రాష్ట్రం ఏర్పడ్డాక, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థలో బలమైన మార్పులు వస్తాయని తెలంగాణ సమాజం ఆశించింది. కానీ ఆ స్థాయిలోనే గత పాలకుల మాటలు కోటలు దాటాయి తప్పా కానీ ఆచరణ గడప దాటలేదనీ అన్నారు, గత పాలన పద్ధతులనే కొనసాగిస్తున్నారు అని మడ్డిపడ్డారు, మూడేండ్లుగా తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయని కారణంగా విద్యార్థులు విద్యా భవిష్యత్ అంధకారంలోకి నెట్టివేయబడుతున్నదని అన్నారు. ఫండ్స్ రిలీజ్ చేయని కారణంగా ప్రభుత్వ విద్యా సంస్థలు సైతం విద్యార్థుల నుండి ముందస్తు ఫీజులు వసూలు చేసే స్థాయికి విద్యా వ్యవస్థ దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకి మంత్రిగా ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ సమస్యలకు నిలయంగా విద్యా రంగం మారిపోవడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ప్రభుత్వ అధినేత విద్యా శాఖ పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తే సమస్యలు ఎందుకు పునరావృతం అవుతాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో సుమారు 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల నిధులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర మంత్రులు మాత్రం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల రీయింబర్స్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని 3,4 తేదీల 48 గంటల బంద్ ను జయప్రదం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పిడిఎస్యు ఖమ్మం జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల జిల్లా నాయకులు బొడ్డు రాము, జంపన్న, సాయి, చాను తదితరులు నాయకత్వం వహించారు.

కళాశాలల బంద్ విజయవంతం చేయండి

పిడిఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

చేవెళ్ళ జూలై 01(నినాదం న్యూస్) : పిడిఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చేవెళ్ల పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల వద్ద జూలై 2,3,4 వ తేదీలలో జరగబోయే 72 గంటల బందును విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం వాల్ పోస్టర్లు విడుదల చేశారు. సందర్భంగా పిడిఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి .శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు ఎంబర్స్మెంట్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద, విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని అంతేగాక డిగ్రీ, పీజీ చదువుకున్న విద్యార్థులు పై తరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమాన్యం అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నారని ఇందు వల్ల ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియం బర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తున్నాయని అందులోని భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా పాలన కొనసాగిస్తుందని నీరు పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని లక్ష్యంతో పాలకవర్గాలు ఈరోజు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ, లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమా లను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా ఫెసిలిటేటరుకు సమ్మె నోటీసు అందించిన ఆశా వర్కర్లు

గుండాల, జూలై 01, (నినాదం) : మండల కేంద్రంలోని పీహెచ్సీ లో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఆశా ఫెసిలిటె టర్ కు జూలై 09 నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు ను ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ నాయకులు అందించా రు. అనంతరం యూనియన్ నేత ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నభి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ సుశీలలు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోధీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని, అందులో భాగంగా కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారని దుయ్యబట్టారు. ఈ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 09 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సరోజిని, లక్ష్మి నరసమ్మ, విజయలక్ష్మి, పార్వతి, కళావతి, వినోద, లక్ష్మి, వసంత, రామక్క, ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల తేదీలను వెంటనే ప్రకటించాలి
పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

హుజూర్ నగర్, గరిడేపల్లి జూలై 01 (నినాదం) : వానాకాలం సీజన్ ప్రారంభమై రైతులు ముమ్మరంగా వ్యవసాయ పనులు చేసుకుంటున్నందున సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల తేదీలను వెంటనే ప్రకటించి ప్రభుత్వం రైతులకు అండగా నిలబడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణానది పరివాహ ప్రాంతంలో భారీగా వర్షాలు పడుతూ జూరాల ప్రాజెక్టు నిండి శ్రీశైలం ప్రాజెక్టు నిండటానికి దగ్గరలో ఉన్నందున, సాగు నీటికి ఇబ్బంది ఉండదని అర్థం అవుతుంది. ప్రభుత్వ పెద్దలు సాగర్ ఆయకట్టుపై ద్రుష్టిపెట్టి నీటి విడుదల తేదీలను ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ వానాకాలం సీజన్లో ఎరువుల కొరత రాకుండా చూడటానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా యూరియా కొరత రాకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, మామిడి శ్రీను, చేవా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పూర్తికాని నిర్మాణం.. లబ్ధిదారుల అనుమానం

మల్లాపూర్, జూలై 01 (నినాదం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశం తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలో ప్రతి మండల కేంద్రంలో నమూనా ఇల్లు నిర్మించి. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఆదర్శంగా నిలవాలనే ఆశయం నీరుగారుతుంది. అందుకు మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ పనులే నిదర్శనం. నమూనా ఇంటి నిర్మాణానికి నిధుల కొరత? లేకా అధికారుల నిర్లక్ష్యమా..? అనేది తెలియకుండా పోయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు నిలిచిపోయి అసంపూర్ణంగా మిగిలిపోయింది. నమూనా ఇల్లు నిర్మాణానికి అధికారులు ఇంత నిర్లక్ష్యం వహిస్తే నిరుపేదలకు అందించే ఇంటి నిర్మాణానికి నిధులు ఎలా మంజూరు చేస్తారని ప్రజల్లో సందేహాన్ని కలిగిస్తుంది. మండల ఎంపిడిఓ కార్యాలనకి వచ్చిన ప్రజలకు పిల్లర్లు లేని ఇల్లు చూసి అయోమయానికి గురవుతున్నారు. పిల్లర్స్ తో నిర్మిస్తే నిధులు వస్తాయా లేదా అనే అపోహ ప్రజలలో నాటుకుపోయింది. సంబంధిత అధికారి ఏఇ నీరజ్ ని వివరణ కోరగా మల్లాపూర్ కి ఇన్చార్జంగా నిర్వహిస్తుండటంతో మల్లాపూర్ మండలం పై అవగాహన లేదని చెప్పడం మండల ప్రజలను ఆర్చర్యానికి గుర్తుచేస్తుంది. సంబంధిత అధికారికే అవగాహన లేకుంటే లబ్దిదారుల పరిస్థితి ఏంటని ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై పై అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

పెట్రోల్ బంకును వ్యతిరేకిస్తూ రెండో రోజుకు చేరిన నిరాహార దీక్షలు

దమ్మపేట, జులై 1 (నినాదం): మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్మిస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులను నిలిపివేయాలంటూ కొనసాగిస్తున్న రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ల రవి మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణలో పెట్రోల్ బంకు నిర్మాణం నిలిపివేయాలని, మండలంలోని ప్రయాణికులకు అనుకూలంగా బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత 30 సంవత్సరాలుగా ఉన్న బస్టాండ్ ను ఈరోజు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టి గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. మా బస్టాండ్ మాకు కావాలంటూ నినాదాలు చేస్తూ తక్షణమే పెట్రోల్ బంకు పనులను ఆపి బస్టాండుకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. లేనియెడల పార్టీలకతీతంగా రిలే నిరాహార దీక్షలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లాయర్ భవాని కృష్ణ యాదవ్, పసుమర్తి పుల్లారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థిని ఆత్మహత్య ప్రభుత్వానిదే బాధ్యత
ప్రిన్సిపాల్‌ని వెంటనే సస్పెండ్ చేయాలి
ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ మంద రాజు

భీమదేవరపల్లి జూలై 1 (నినాదం న్యూస్) : హనుమకొండ జిల్లా పరకాల మండలం మలక్ పేట శివారులోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్) లో పదవ తరగతి చదువుతున్న శ్రీవాణి ఆత్మహత్య చేసుకోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది, దినికి పూర్తి బాధ్యతగా ప్రిన్సిపాల్ కృష్ణ కుమారి ని గురుకులాల సెక్రటరీ వెలుగు వర్షిని విధుల నుండి వెంటనే సస్పెండ్ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ మందరాజు మహారాజ్ డిమాండ్ చేశారు, అలుగు వర్షిని సెక్రెటరీ అయినాప్పటి నుండి పలు గురుకుల పాఠశాలలో ఇలాంటి సంఘటనలు చాలా చోటు చేసుకున్నాయి, అలాగే గతంలో కూడా పిల్లలను వేట్టిచాకిరి చేసుకోవాలని దుర్భాషలాడిన సంఘటనలు ఉన్నాయి,, ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ఈ పాలక ప్రభుత్వం గురుకుల పాఠశాలలో శ్రీవాణి లాంటి విద్యార్థులు ప్రాణాల పోతున్న పట్టించుకోరా అని ప్రభుత్వాన్ని ధర్మసమ్మాజ్ ప్రశ్నిస్తున్నం ఇది ముమ్మాటికి ఎస్సీ ఎస్టీ బీసీల పైన చిన్నచూపు అవుతుందని ఈ రెడ్ల ,రావుల పాలన పేద ప్రజలకు చదువుకు దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా విద్యాశాఖ కమిషనర్ ఆయా జిల్లాల కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

అత్తింటి వేధింపులు భరించలేక...
పురుగుల మందు సేవించి వివాహిత ఆత్మహత్య

మహాముత్తారం, జూలై 01 (నినాదం) : భర్త, అత్తింటి వారి వేధింపులు భరించలేక ఓ వివాహిత పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన వావిళ్ళ గుజరీత అలియాస్ లతకు గతంలో రెండు వివాహాలు జరిగాయి. మూడో వివాహం 2025 మార్చిలో ములుగు జిల్లా మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన ఎడ్ల శివతో కుటుంబ సభ్యులు వివాహం జరిపించారు. వివాహం అనంతరం గుజరిత అలియాస్ లత భర్త ఎడ్ల శివతో కలిసి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. కొన్ని రోజులు మంచిగానే ఉన్న భర్త శివ భార్యపై అనుమానంతో ఇబ్బందులు పెడుతున్నట్టు లత కుటుంబ సభ్యులకు తెలిపింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భార్య భర్తలకు గొడవలు పెట్టుకోవద్దని నచ్చచెప్పే ప్రయత్నంచేశారు. కొన్ని రోజుల తర్వాత శివ తన భార్యతో కలిసి గొడవలు సద్దుమణిగే వరకు హైదరాబాదులో నివాసం ఉంటున్న ఎడ్ల చిరంజీవి ఇంటి వద్దకు వెళ్లి ఉన్నారు. ఈ క్రమంలో ఎడ్ల చిరంజీవి కూడా గుజరిత అలియాస్ లతను లైంగికంగా ఇబ్బందులు పెట్టడంతో లత ఎవరికి చెప్పకుండా పెగడపల్లిలోని తల్లిగారింటికి వచ్చింది. దీంతో శివ ఎవరికి చెప్పకుండా తల్లిగారింటికి ఎందుకు వెళ్ళావని గతనెల 30న తన అన్న చిరంజీవితో పాటు వారి ఆడపడుచులు బావలు పెగడపల్లికి వచ్చి మాకు ఎందుకు చెప్పకుండా ఇలా ఇంటికి వచ్చావని తిట్టారు. దీంతో లతా జరిగిన విషయం చిరంజీవి వేదించిన విషయాన్ని కుటుంబసభ్యులకు తెలపడంతో మా మీద అనవసరంగా ఎన్ని ని

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, తెలంగాణ
02 జులై 2025

కాంగ్రెస్ నాయకులు అబద్ధాలతో ప్రజలను ముంచేస్తున్నారు

మల్హార్ జూలై 1 (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ తాడిచర్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిన్న మాట్లాడినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధాలతో ప్రజలున్నట్టేట ముంచేటట్టు మాట్లాడారని తెలుపుతూ మా యొక్క నాయకుడు పుట్ట మధుకర్ గతంలో మేము తాడిచెర్ల నుండి భూపాలపల్లి వరకు రోడ్డును 2023 వ సంవత్సరంలో జీవో తో పాటు రోడ్డు ఎస్టిమేషన్ 33 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది రోడ్డు నిర్మాణం కూడా ఐ కొంత ఫారెస్టులు కూడా క్లియర్ గా కూడా అయినది ఫారెస్ట్ వాళ్లకి కట్టే డబ్బులు సుమారు నాలుగు కోట్ల 70 లక్షల రూపాయలు కట్టవలసి ఉండెను కానీ అంతలోనే ఎలక్షన్ వచ్చినందున, కానీ మీరు అధికారంలోకి వచ్చి 18 నెలలైనా కూడా ఎందుకు ఆ రోడ్డు స్థానిక ప్రజలకు కల్పించడం లేదు ఇది ఇదేనా మీ పనితనం అని కాంగ్రెస్ నాయకులను అడుగుతున్నా. స్థానిక ప్రజలు అదనంగా ప్రయాణించాలంటే సుమారు 23 కిలోమీటర్లు తిరిగివలసి వస్తుంది దీనికి కారకులు మీరు కాదా? గతంలో 5 టర్ముల ఎమ్మెల్యే చేసి ప్రజెంట్ మంత్రిగా చేస్తున్నావు కూడా ఎందుకు చేయడం లేదు మీరు మీ నాయకుడిని ప్రశ్నించడం లేదా? కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి నాన్న హంగామా చేసి చేతులు దులుపుకున్నారూ. దీనికి సిగ్గు అనిపించడం లేదా? మీ ప్రభుత్వం వచ్చినాక రెండు

పంటల రైతు భరోసా డబ్బులు ఎగ్గొట్టడం తో రైతులు స్థానిక ఎన్నికలలో మీకు సన్మానం చేయడానికి సిద్ధంగా ఉన్నారు ఎన్నికలలో 420 హామీలలో ఉన్న తులం బంగారం ఎక్కడ? ఎప్పుడు ఇస్తున్నారు? దీనికి పంగనామం పెట్టినట్టేనా! సీఎం తర్వాత సీఎం అని చెప్పుకుంటున్నారు ఐటి కంపెనీలు తెచ్చారు అంటున్న మన మంతిని ప్రాంతానికి ప్రాంతానికి ఐటి కంపెనీలు ఎన్ని వచ్చాయి? అందులో మలహార్ మండలనికి ఎంత మందికి ఉద్యోగాలు ఇప్పించారు ? దీనికి మాత్రం సమాధానం చెప్పాలే? కానీ అబద్ధాల మాటలు మాట్లాడుతూ కాలం వెలదీస్తున్నారు. దేంజర్ జోన్లో గురించి చాలా విషయాలు మాట్లాడుతున్నారు. తాడిచర్ల ప్రజలు అందరు గమనిస్తున్నారు. దేంజర్ జోన్ లో ఉన్న ప్రజలకు న్యాయం చేయాలి కానీ మీలో కొంతమంది నాయకులు వారి నోట్లో మట్టి కొడుతున్నారు ఇన్ని తెలిసిన మీ నాయకునికి సీఎం తర్వాత సీఎం చెప్పుకుంటున్నారు కదా తాడిచెర్ల ప్రజలకు లాభం చేయకూర్చే పని ఒకటైన మీ ద్వారా చేపించారా? తక్షణమే తాడిచర్ల దేంజర్ జోన్లో ఉన్న ప్రజలకు న్యాయం చేయాలే లేకుంటే మీకు తగిన శాస్తి స్థానిక ప్రజలు స్థానిక ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెడతారు అని తెలుపుతునము. దేంజర్ జోన్లో ఉన్న ప్రజలకు న్యాయం చేయని పక్షంలో అడ్డుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం మీరు కాంగ్రెస్ పాల్గొనడానికి సిద్ధమేనా? ఎమ్మార్ కంపెనీ లో పైసలు వసూలు చేసి ఉద్యోగాలు ఎవరు పెట్టించారో తెలియపర్చాలి ఆధారాలు లేకుండా మాట్లాడద్దని హెచ్చరిస్తున్నాము. మా అభివృద్ధి మలహార్ మండల ప్రజలకు తెలుసు ప్రభుత్వ కార్యాలయాలు సుదూర ప్రాంతంలో ఉండెను మా హయంలో ప్రజలకు సౌకర్యంగా కార్యాలయలను తాడిచెర్లలో నిర్మించి రవాణా ఖర్చులు తగ్గించి సులభంగా జవాబిదారితనం అధికారుల ద్వారా అందిస్తున్నాము దానికి కారణం మా నాయకుని పుట్ట మధుకర్ గొప్పదనం. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మలహార్ మండల ప్రజా ప్రతినిధులు పార్టీ నేతలు నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం కనీస మౌలిక సదుపాయాలు కల్పనపై విద్యా, టిజిడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో కనీస సౌకర్యాలు కల్పనకు జిల్లాలోని 5 జూనియర్ కళాశాలలకు 41.07 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. ఈ నిధులతో సివిల్ మరమ్మతులు, ఎలక్ట్రికల్, మంచినీరు, పారిశుధ్య కార్యక్రమాలు వంటి సదుపాయాలపై ఫోకస్ చేయాలని, పనులను ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకన్న, డీఈఓ రాజేందర్, టీజడబ్ల్యూఐడిసి డిఈ రామకృష్ణ, ఏఈ మహేందర్, కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

డ్రోన్ల వినియోగానికి సంఘాలు ఎంపిక చేయాలి...

- ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించాలే
- కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): వ్యవసాయంలో డ్రోన్ల వినియోగానికి సంఘాలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో రైతు ఉత్పత్తి సంఘాలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, సహకార సంఘాలకు డ్రోన్స్ పంపిణీపై వ్యవసాయ, ఉద్యాన, సహకార, డిఆర్డీఓ, నాబార్డ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించేందుకు డ్రోన్ల వినియోగంపై చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో పంపిణీ చేసేందుకు 12 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని, వాటిని మండలాల వారీగా ఒక్కో మండలానికి ఒక డ్రోన్ చొప్పున పంపిణీ చేయాలని తెలిపారు. ఇందుకోసం విజయవంతంగా నడుస్తున్న రైతు ఉత్పత్తి సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, సహకార సంఘాల నుండి సభ్యులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ మూడు కేటగిరీల సంఘాలను ప్రామాణికంగా తీసుకుని మండలానికి ఒకటి చొప్పున అన్ని మండలాలు కవరు అయ్యేలా డ్రోన్లు పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు, ఉద్యాన వనశాఖాధికారి సునీల్ కుమార్, డిఆర్డీఓ బాలకృష్ణ, డీసీఓ వాల్య నాయక్, నాబార్డు ఈజిఎం చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షేమ పథకాలపై సమగ్ర శిభిరాలు...

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 01(నినాదం): జూలై 1 నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకు జరుగనున్న జనసురక్షా ప్రచార కార్యక్రమంలో బాగంగా భారత ప్రభుత్వం సూచనల మేరకు ఆర్థిక సంక్షేమ పథకాలపై సమగ్ర శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఎల్డిఎం తిరుపతి తెలిపారు. ఈమేరకు మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాటారం శాఖ ఆధ్వర్యంలో కాటారం మండలం అంకుషాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా ప్రధానమంత్రి జనధన్ యోజన , ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన , ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , అటల్ పెన్షన్ యోజన , అలాగే కెవైసీ పునరిద్దరణ నూతన నమోదులు, పునర్నవీకరణలను ఈ కార్యక్రమంలో చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి లబ్దిదారుడికి ప్రధాన ఆర్థిక సామాజిక భద్రతా పథకాల పరిధిని 100శాతం పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, అంకుషాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల వాహనాలపై చర్యలు తీసుకోవాలి

- మంథని సిఐకి విద్యార్థి సంఘాల నాయకుల వినతి

మంథని, జులై 1 (నినాదం న్యూస్)
ప్రవేట్ పాఠశాలలో పరిమితికి మించి విద్యార్థులను రవాణా చేస్తున్న విద్యాసంస్థల వాహనాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంథని సీఐ బి. రాజు కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో విచ్చలవిడిగా ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన బస్సులు, ఆటోలు, టాటా మ్యాజిక్ లాంటి వాహనాలలో పరిమితికి మించి విద్యార్థులను రవాణా చేయడం జరుగుతుందని ఆరోపించారు. ఒక్కోక్క ఆటోలో, టాటా మ్యాజిక్ వాహనాల్లో మోతాదుకు మించి సుమారు 20 నుండి 30 విద్యార్థులను అధిక సంఖ్యలో పిల్లలను ఎక్కించుకుంటున్నారని తల్లితండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాహనాల నిర్వహణ బాధ్యత విద్యా సంస్థల యాజమాన్యాలదే అయినప్పటికీ, వాహనాల ఫిట్నెస్ విషయంలో మాత్రం అజాగ్రత్త వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిట్నెస్ లేని వాహనాలను ఉపయోగించి అధిక సంఖ్యలో విద్యార్థులను రవాణా చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలపై వెంటనే రవాణా శాఖ, విజిలెన్స్ సంబంధిత అధికారులతో పాటు పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై మంథని సీఐ బి. రాజు సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, సురేష్ పాల్గొన్నారు.

ప్రజలకు అండ..... ఎర్రజెండా...

- జూలకంటి రంగారెడ్డి

హుజూర్‌నగర్, జూలై 01 (నినాదం న్యూస్): ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది ఎర్రజెండా ఒకటేనని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని చింతలపాలెం మేళ్లచెరువు గరిడేపల్లి హుజూర్నగర్ మండలాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలకు ఒకరోజు రాజకీయ శిక్షణ తరగతులను మంగళవారం గరిడేపల్లి లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. అధికారం చేపట్టే పాలకులు ఎవరైనా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ప్రజల పక్షాన ఉండి పోరాడే నైజం ఎర్రజెండాకే ఉందని తెలిపారు. సమస్యలపై స్పందించి ప్రజా పోరాటాలు ఉద్యమాలు నిర్వహించేది ఎర్రజెండా మాత్రమేనని ప్రజలందరికీ తెలుసని ఆయన తెలిపారు. నేడు ప్రపంచంలో యుద్ధ వాతావరణం నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల్లో కొన్ని సంపన్న దేశాలు తమ ఆధిపత్యం కోసం చేస్తున్న ప్రయత్నాలే యుద్ధ మేఘాలు తలెత్తడానికి కారణం అవుతున్నాయని అన్నారు. దీనిలో భాగంగానే రష్యా, ఉక్రేయన్, ఇజ్రాయిల్ ఇరాన్, భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధాలు జరిగిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. ఈ ఆధిపత్య పోరులో వేలాదిమంది ప్రజలు ప్రాణాలు పోగొట్టుకున్నారని, దీంతోపాటు ప్రజల సంపద ధ్వంసం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని దేశాలు అవలంబిస్తున్న తీరుతో నేడు ప్రపంచవ్యాప్తంగా అశాంతి అలజడులు ఆందోళనలతో అట్టుడికి పోతుందని తెలిపారు. ఈ పరిణామాలన్నీ ప్రపంచశాంతికి భగ్నం కలిగించేవని, వీటిని అధిగమించేందుకు ప్రపంచ దేశాలన్నీ ఆలోచించాల్సిందిగా ఆయన సూచించారు. పాలకులు ప్రజల అవసరాలను తీర్చకుండా అధికార దాహంతో ముందుకెళ్లడం సరే అయింది కాదన్నారు. ప్రజల సమస్యలను పక్కకు పెట్టి, కేవలం కార్పొరేట్ శక్తులకు దాసోహం అయ్యి దానిని దేశాభివృద్ధి చెందిందని చెప్పటం సిగ్గుచేటు అన్నారు. కేంద్రంలో 10 సంవత్సరాల మోడీ పాలనలో సాధించిందేమీ లేదని విమర్శించారు. ప్రజల సంపదలను పన్నుల రూపంలో పాలకులు కార్పొరేట్ శక్తులకు అందచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు మారుతున్న పేద ప్రజలకు మాత్రం న్యాయం జరగటం లేదన్నారు. విపరీతంగా పెరిగిన ధరలు, ప్రజలపై మోపుతున్న పన్నుల భారాలు తప్ప పేద ప్రజలను బాగు చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదన్నారు. ఎర్రజెండా అధికారంలో ఉన్న దేశాల్లో మాత్రం ప్రజల అవసరాలను తీరుస్తూ దేశాభివృద్ధి కోసం ముందుకెళ్తున్న తీరు ఈరోజు అన్ని దేశాలు ఎర్రజెండా వైపు చూసే విధంగా పరిస్థితి తయారయింది అన్నారు. ఎన్నో ఏళ్లగా పోరాటాలు చేసి ఎర్రజెండా ఆధ్వర్యంలో కార్మిక చట్టాలను తీసుకువస్తే నేడు కేంద్ర రాష్ట్ర పాలకుల తీరుతో ఆ చట్టాలను కనుమరుగు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలు కార్మిక వ్యతిరేక విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలతో దేశ రాష్ట్ర ప్రజల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందన్నారు. మోడీ పాలనలో రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురాగా దానిపై జరిగిన రైతు ఉద్యమంలో 900 మంది రైతులు ప్రాణాలు పోగొట్టుకున్నారని దీంతో వెనక్కు తగ్గి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకున్నదని ఆయన గుర్తు చేశారు. నేడు కమ్యూనిస్టు పార్టీ ఎక్కడ ఉంది అని ప్రశ్నించే వారికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని కార్యకర్తలు సమాధానం చెప్పాలని ఆయన కోరారు. పాలకులు అవలంబిస్తున్న తీరుపై ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని దోపిడీ, అన్యాయాలపై గొంతు ఎత్తాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు, పేద ప్రజలకు, కార్మిక వర్గాలకు ఒరిగిందేమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. పాలకులు ఇప్పటికైనా వారి తీరు మార్చుకోకుంటే ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన ఎర్రజెండా నిలబడి ఉద్యమాలు చేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకుని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నాయకులు అత్యధిక స్థానాలు సాధించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందనే విషయాన్ని వచ్చి ఎన్నికల్లో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన నిలబడి స్థానిక నాయకులంతా అధికారులను ఎక్కడికక్కడ నిలదీయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ఆయన కోరారు. ఎర్రజెండా పార్టీలో పనిచేస్తున్నందుకు ప్రతి కార్యకర్త గర్వంగా నిలిచే విధంగా ప్రజల పక్షాన పోరాడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మ ది వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నగరపు పాండు ములకలపల్లి రాములు జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి ఎస్ కే యాకూబ్ బ్రహ్మం సైదులు మండల కమిటీ సభ్యులు తుమ్మల సైదయ్య యానాల సోమయ్య బోయిళ్ల అర్జున్ దోసపాటి బిక్షం బి. శ్రీనివాస్ నందిపాటి మట్టయ్య సుధాకర్ అంబటి బిక్షం మండవ సైదులు వెంకటేశ్వర్లు శీను రాచముల రామస్వామి వెంకయ్య శీను వీర రాఘవయ్య వీరస్వామి వివిధ మండల కార్యదర్శిలు గ్రామ శాఖలు నాయకులు తదిరులు పాల్గొన్నారు.

రాజంపేట గ్రామపంచాయతీకి పారిశుద్ధ్య సిబ్బందిని కేటాయించాలి

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 01(నినాదం న్యూస్): జిల్లాలోని రాజంపేట గ్రామపంచాయతీకి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నుండి వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని కేటాయించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ, రాజంపేట గ్రామపంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఏర్పడే సమయంలో రాజంపేటను 10 వార్డులతో నూతన గ్రామపంచాయతీగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలో 1750 మంది జనాభా ఉన్నారని, పారిశుధ్య సిబ్బందిని ఆసిఫాబాద్ మున్సిపాలిటీ నుండి కేటాయించాలని తెలిపారు. మున్సిపాలిటీ తో పాటు రాజంపేట గ్రామపంచాయతీలో ప్రతిరోజు తడి, పొడి చెత్తలను ఇంటింటి నుండి సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. రాజంపేట గ్రామపంచాయతీకి ట్రాక్టర్, చెత్తను తరలించే ట్రాలీలు అందించాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాకాలం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, మందులను పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ గజానంద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉదారతకు మారు పేరు.. వాసాల శ్రీనివాస్ దంపతులు..

- మెరిట్ విద్యార్థులకు నగదు అందజేత

సుల్తానాబాద్, జూలై 01 (నినాదం న్యూస్): సామాజిక సేవలో ఓ అడుగు ముందుంటారు ఈ దంపతులు. మానవత్వానికి ప్రతిరూపంగా నిలు స్తున్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెం దిన వాసాల శ్రీనివాస్ దంపతులు ఎస్ఎస్సి పరీ క్షల్లో మండల స్థాయి ర్యాంకును సాధించిన విద్యా ర్థులకు ఆర్థిక సహాయం అందజేసి మరోసారి తన ఉదారతనుచాటుకున్నారు. సామాజిక సేవ చేస్తూ పరో క్షంగా పాలుపంచు కుంటూ తన సేవా మాన వత్వాన్ని మరోసారి రుజువు చేశారు. ఆత్మీయత, మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): గత ప్రభుత్వంలోనే అమలులోకి రావలసిన పి.ఆర్.సి, సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించడం, బకాయి పడ్డ బిల్స్ ను వెంటనే ఇవ్వడంలాంటి సమస్యలు ప్రస్తుత ప్రభుత్వంలో కూడా పెండింగ్ లోనే ఉన్నాయని, వీటిని వెంటనే పరిష్కరించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ అశోక్ ఏ తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం టి టి ఎఫ్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరించిన విద్యారంగ అపసవ్య దోరణలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ లోకం అనేక పోరాటాలు నిర్వహించిందని ఆ పోరాటాల ఫలితంగానే నేటి ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో విద్యారంగానికి 15శాతం బడ్జెట్ కేటాయింపు అధికారంలోకి రాగానే పిఆర్సి అమలు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, పెండింగ్ బిల్స్ క్లియర్ చేయడం లాంటి వాటిని పేర్కొనడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడిచిన హమీలు అమల్లోకి రాలేదని పేర్కొన్నారు. మరొకవైపు కేంద్ర ప్రభుత్వం ఎం ఈ పి 2020 విధానాన్ని మన రాష్ట్రంలో అమలులోకి తీసుకొస్తుందని ఇది పూర్తిగా ప్రైవేటీకరణను పెంచే విధంగా ఉంటూ ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేస్తూ శాస్త్రీయ ఆలోచనలను తగ్గించే విధంగా ఉంటుందన్నారు. ఈ క్రమంలో వెంటనే ఎన్ఈఈపీ 2020 ని రద్దు చేసి శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించే విధంగా ఉండే విద్యా విధానాన్ని తీసుకురావాలన్నారు తక్షణమే ఎంఈఈపి 2020 ని మన రాష్ట్రంలో అమలులోకి రాకుండా ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వీరేశం వీరన్న, ప్రభాకర్లతో పాటు రాష్ట్ర కౌన్సిలర్స్ సుదర్శనం, రమణారెడ్డి, లక్ష్మణ్ నాయక్, సుదర్శన్, రవీందర్ రెడ్డి, మండల ప్రధాన బాధ్యులు రాంసింగ్, విజయ్ కుమార్, మధు సారంగపాణి, సంపత్, శ్రీనివాస్, రాజేశం, మెహరాజ్, చంద్రశేఖర్, అపర్ణ గోవర్ధన్ శ్రీనివాస్ సిరాజుద్దీన్ మహేష్ ఆడిట్ కమిటీ సభ్యులు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

- మంథని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోదుంపురం విజయ్ కుమార్

మంథని, జూలై 01 (నినాదం న్యూస్): కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా వృత్తులు కోల్పోయి స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్వర్ణకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని మంథని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోదుంపురం విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మంథనిలో అత్యవసరంగా ఏర్పాటు చేసిన స్వర్ణకార సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థ సుమారు రూ.700 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న కర్మాగారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోతుండడాన్ని పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం, మంథని స్వర్ణకార సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చేతి వృత్తులకు చేయూతను అందించవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ తరతరాలుగా కులవృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఇలాంటి నిర్ణయాల వల్ల మా స్వర్ణకార వృత్తిదారులు ఇంకా పనులు కోల్పోయే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. ఓవైపు పెరుగుతున్న బంగారం ధరల మూలంగా పనులు లేక ఇప్పటికే అనేకమంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తూన్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ జ్యువెలరీ వ్యవస్థకు అందించదలచుకున్న మద్దతును ఉపసంహరించుకొని స్వర్ణకార వృత్తిదారులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. చేనేత కార్మికులకు ఇచ్చినట్లుగానే స్వర్ణకారులకు కూడా ఆర్థిక సహాయం అందించాలని, 50ఏళ్లు నిండిన స్వర్ణకారులకు మూడు వేల పింఛన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వంగల తిరుమలేష్, స్వర్ణకార సంఘం జిల్లా ముఖ్య సలహాదారు పూసాల బాలాజీ, జిల్లా కార్యదర్శి సిరికొండ నాగన్న,